# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 30.04.2025 | 24 క్యారెట్లు 91,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:179



SHANTASRIRAM CONSTRUCTIONS
WHERE TRUST IS A TRADITION
30 YEAR
LEGACY OF SHANTASRIRAM






98499-55887 | 99593-11299

TG RERA | hmda

www.shantasriram.com

# నేడే.. టెన్త్ రిజల్ట్

- ఒంటి గంటకు రిలీజ్ చేయనున్న సీఎం
- ఈసారి నో జీపీఏ..ఇక నుంచి మెమోలపై మార్కులు, గ్రేడ్లు..



విశాల భారతి, ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షల ఫలితాల రేపు విడుదల కానున్నాయి. ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరగ్గా దాదాపు 5లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం, మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న

..మిగతా 3 లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 30.04.2025 | 24 క్యారెట్లు 91,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:179

www.vishalabharati.com


# కాళేశ్వరంతో బీఆర్ఎస్ కక్కుర్తి బట్టబయలు

- కమిషన్ల కోసమే బీఆర్ఎస్ బరితెగించింది
- లక్ష కోట్లు ఖర్చు చేసినా పనికి రాని ప్రాజెక్టుగా కాళేశ్వరం
- డిజైన్, నిర్మాణ లోపం, మెయింటనెన్స్ లోపాలతోనే కుంగుబాటు
- ఎన్డీఎస్ఏ నివేదికపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**కమీషన్ల కోసమే బీఆర్ఎస్**

ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందనీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికతో గత ప్రభుత్వం బరితెగింపు ఏ స్థాయిలో ఉందనే విషయం బట్టయలైందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట ఘోర మానవ నిర్మిత విపత్తును సృష్టించిందని ఆయన ఆరోపించారు. ఈ ప్రాజెక్టుతో బీఆర్ఎస్ అపఖ్యాతిని మూటగట్టుకుందన్నారు.

విశాలభారతి-స్టేట్ బ్యూరో :

బీఆర్ఎస్ అసమర్ధత పాలన తీరును ప్రతిబింబించేలా ఎన్డీఎస్ఏ నివేదిక ఉందన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా నిర్మించడంతోనే కాళేశ్వరం కుప్పకూలిందని మండిపడ్డారు.

ఇకనైనా బీఆర్ఎస్ నేతలు సిగ్గుతో తలదించుకోవాలని చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన తుది నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సచివాలయంలో పవర్ పాయింట్





ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్, ఆపరేషన్ అండర్ మెయింటెనెన్స్ లోపాలతోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందనీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికతో స్పష్టమైందన్నారు. ఇకనైనా క్షమాపణలు చెప్పాలని, ఎన్డీఎస్ఏ రిపోర్టునే బీఆర్ఎస్ తప్పుబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధతను ఈ నివేదిక స్పష్టంగా వివరించిందన్నారు. మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఉన్న లోపాలు బయటపడ్డాయని తెలిపారు. డీపీఆర్

..మిగతా 3 లో

# ఉత్తమ్ చెప్పినవన్నీ ఉత్తమాటలే: హరీష్ రావు

- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందనీ నివేదికలో ఉందా?
- ప్రిపేరేషన్ లేకుండానే మంత్రి మీడియా సమావేశం
- బీఆర్ఎస్ మీద విమర్శలు చేయడానికేనా రిపోర్టుపై పీపీటీ
- ఎన్డీఎస్ఏ ఏర్పాటు బిల్లును లోక్‌సభలో వ్యతిరేకించిన ఉత్తమ్ కుమార్
- అప్పుడు రాంగ్ అయ్యింది, ఇప్పుడు రైట్ ఎట్ల అవుతుంది.
- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదు.
- ధ్వజమెత్తిన మాజీ మంత్రి హరీశ్ రావు




విశాలభారతి-స్టేట్ బ్యూరో :

ఎన్డీఎస్ఎ రిపోర్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పినవన్నీ ఉత్తుత్తి మాటలేనని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఆయన చెప్పిన అంశాలు, మీడియా ముందు పెట్టిన ప్రజెంటేషన్ కేవలం రాజకీయ ప్రసంగం మాదిరిగా ఉందన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక మంత్రి ఉత్తమ్ ఎల్లెంకల పడ్డారని ఎద్దేవా చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. బీఆర్ఎస్ మీద విమర్శలు చేయడానికి రిపోర్టుపై పీపీటీ ప్రసంగం ఉందన్నారు. మంత్రి ఉత్తమ్ మీడియా సమావేశంలో సంగతి

..మిగతా 3 లో




# శ్రీతేజ్ కోలుకున్నాడు..

- కిమ్స్ ఆసుపత్రి నుండి నుంచి డిశ్చార్జ్
- 4నెలల 25 రోజుల పాటు చికిత్స
- సంచలనం సృష్టించిన సంధ్య థియేటర్ తొక్కిసలాట..

విశాల భారతి - హైదరాబాద్ :

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ ఆస్పత్రి నుంచి

..మిగతా 3 లో



# మహానగరాన్ని సుందరీకరించండి

- అందాల పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- దేశ విదేశాల నుంచి వచ్చే అందాల తారలు, అతిథుల బసకు పకడ్బందీ ఏర్పాటు
- చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సమీక్ష

విశాలభారతి-స్టేట్ బ్యూరో :

వచ్చే నెల పదో తేది నుంచి జరగనున్న మిస్ వరల్డ్ 2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా జరగనున్న ఈ పోటీలకు నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిద్దాలని సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ పోటీల ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం

..మిగతా 3 లో

# సారీ సార్ ... నేనొప్పుకోను

- ఎమ్మెల్యే ఉన్నాడనుకున్నారా ? చచ్చాడనుకున్నారా ?
- మంత్రి తుమ్మల ప్రోగ్రాంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఫైర్
- తనకు తెలియకుండా ప్రోగ్రాం ఎలా పెడతారంటూ అధికార్లపై ఆగ్రహం
- తుమ్మల వారించినా ... సారీ సార్ ... నాకు అవసరం లేదంటూ తిరస్కరణ
- ఆగి పోయిన రూ. 15 కోట్ల విలువైన బీటీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన

విశాలభారతి-స్టేట్ బ్యూరో :

అధికార పార్టీకి చెందిన అశ్వరావు పేట



ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికార్లపై మండి పడ్డారు. నియోజక వర్గంలో తనకు తెలియ కుండా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటన ఖరారు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మల సమక్షంలోనే జిల్లా అధికార్లను నిలదీశారు. " నాకు మీరు చెప్పాలి గదా ? నాకు చెప్పారా ? టూర్ షెడ్యూల్ ఏమైనా చెప్పారా నాకు ? నేనొక ఎమ్మెల్యేని మీరు నాకు చెప్పారా ? చెప్ప లేదు గదా? ఎందుకు చెప్ప లేదు ? ఎమ్మెల్యే

..మిగతా 4 లో

# నేటితో టెట్ గడువు ముగింపు

- 1,35,745 అప్లికేషన్లు

విశాల భారతి- స్టేట్ బ్యూరో:

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) అప్లికేషన్ గడువు బుధవారంతో

..మిగతా 3 లో

# గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ

- మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది
- కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలోని శక్తులు, పాకిస్తాన్ కు ఇష్టంలేదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

..మిగతా 3 లో



# బదిలీపై స్మితా గీతోపదేశం

- 'కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన'- అంటూ సర్కారు ఆన్సర్
- ఘాటైన ట్వీట్‌తో మరో వివాదానికి తెరలేపిన ఐఏఎస్ అధికారి

విశాలభారతి- స్టేట్ బ్యూరో :

ఐఏఎస్ అధికారిణి స్మిత సభర్వాల్ బదిలీ

..మిగతా 4 లో



# ఇందిరమ్మ ఇళ్లు... ఇదేం లొల్లి?

- ఇండ్లలో కేటాయింపులో అవకతవకలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు
- కాంగ్రెస్ వారికే ఇస్తున్నారని ప్రజల ఆగ్రహం
- దివ్యాంగులకూ మొండి చేయి చూపుతున్న హస్తం పార్టీ
- అధికారులను లోపలేసి తాళం వేసి నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లపై తీవ్ర నిరసనలు..

విశాలభారతి- స్టేట్ బ్యూరో :



రాష్ట్ర సర్కార్ ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అభాసుపాలవుతోంది. నిజమైన బాధితులకు న్యాయం జరగడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట ఈ పథకంపై నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. నిజమైన లబ్ధిదారులకు మొండిచేయి చూపుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అసలైన లబ్ధిదారులను పట్టించుకోవడం లేదని అధికారులు, నాయకుల తీరుతో తీవ్ర

..మిగతా 5 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
30.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొలేరో వాహనం.. ఇద్దరి మృతి

**విశాలభారతి- స్టేట్ బ్యూరో :**
గద్వాలలో బొలేరో వాహనం బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన బస్టాప్‌లో నిలబడి ఉన్న నర్సింగ్ విద్యార్థినుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థినులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం కొందరు నర్సింగ్ విద్యార్థినులు కాలేజీ ముగిసిన తర్వాత హాస్టల్‌కు వెళ్లేందుకు బస్టాప్‌లో నిలబడి ఉండగా.. వారిపైకి వాహనం దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో అక్కడున్నవారంతా కేకలు వేయడంతో భీతావహ వాతావరణం నెలకొంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా కేంద్రంలో పాత ఎస్పీ ఆఫీసులో ఏర్పాటుచేసిన నర్సింగ్ కాలేజీకి చెందిన విద్యార్థినులు తమ హాస్టల్‌కు వెళ్లేందుకు కొత్త హౌసింగ్ బోర్డ్ టర్నింగ్ బస్‌స్టాప్ వద్ద వేచి ఉండగా బొలేరో వాహనం ఒక్కసారిగా దూసుకొచ్చింది

# మహానగరాన్ని సుందరీకరించండి

మొదటి పేజీ తరువాయి

మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందాల పోటీకి సంబంధించి చేసిన, చేస్తోన్న ఏర్పాట్ల వివరాలను సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశ విదేశాల నుంచి ఎంతో మంది అందాల తారలు ఈ పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసే, వారితో పాటు వచ్చే విదేశి, స్వదేశీ అతిథులకు చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. తద్వారా రాష్ట్రానికి పర్యాటకంతో పాటు పెట్టుబడుల స్థాపన కోసం ఆకర్శించాలని నిర్ణయం తీసుకున్నది.

# గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ

- మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది
- కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలోని శక్తులు, పాకిస్తాన్ కు ఇష్టంలేదు
- కాంగ్రెస్ ది రెండు నాల్కల ధోరణి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి- స్టేట్ బ్యూరో :**
రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ మధ్యే పోటీ ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దాదాపు 25 ఏండ్లుగా మజ్లిస్ ఏకగ్రీవంగా హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తూ వస్తోందని, ఈసారి కూడా మజ్లిస్ కు కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చాయని ఆయన పేర్కొన్నారు. మజ్లిస్ ను ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చేందుకే పోటీ చేశామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గిందని, కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ లో సైతం అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదని విమర్శలు చేశారు. పహెల్ గావ్ ఘటనను దేశమంతా వ్యతిరేకిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ది రెండు నాల్కల ధోరణి అంటూ కేంద్ర మంత్రి మండిపడ్డారు. ప్రాంతాలకతీతంగా సైన్యానికి అండగా ఉండాలని ఆయన సూచించారు. మేడిగడ్డ కూలడం నిజామా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్డీఎస్ఏ అనేది చట్టబద్ధమైన సంస్థ అని, సలహాలు, సూచనలు ఇచ్చే సంస్థ అంటూ ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో అవినీతి జరిగిందని, కానీ చర్యలు తీసుకోకుండా ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోందని ఫైరయ్యారు. దీనిపై కాంగ్రెస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పొరపాట్లు ఎక్కడెక్కడ జరిగాయో బయటపెట్టాలని ఆయన పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇన్నాళ్లు ఫాం హౌస్ లో నిద్రించారని, ఆయన సీఎంగా ఉన్న సమయంలో ప్రధాన మంత్రి కార్యక్రమాలను సైతం బహిష్కరించారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇన్నాళ్లు ప్రజాసమస్యలపై మాట్లాడకుండా వరంగల్ సభలో కేసీఆర్ మాట్లాడిపోయారని చురకలంటించారు. చేతిలో తుపాకీ పట్టుకొని శాంతి చర్చలు చేయాలనడం ఎంత వరకు సమంజసమని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. పహల్ గావ్ ఘటన తర్వాత దేశ ప్రజలు, ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని నినదిస్తున్న సమయంలో.. రాహుల్ గాంధీ బాధ్యతను మరిచి ప్రధానిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు.

# 365 బీ జాతీయ రహదారి.. అలైన్మెంట్

- మార్పుకు కేంద్రం అంగీకారం
- ఎంపీ రఘునందన్ రావు చొరవకు ఫలితం
- రైతులకు నష్టం లేకుండా ప్రత్యామ్నయ మార్గం
- హామీ ఇచ్చిన కేంద్ర అధికారులు
- అన్నదాతల హర్షం



**విశాల భారతి - సిద్దిపేట:**

సూర్యాపేట-సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365బీ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది.ఈ రహదారి ప్రాజెక్టు వలన పలు గ్రామాల్లో రైతులు విలువైన సాగుభూములను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో రైతుల తరపున మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చొరవ తీసుకొని,రైతుల ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లారు.ఈ విషయమై మంగళవారం జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు.దుద్దేడ,ఎన్సాన్‌పల్లి, మార్పడగ, బురుగుపల్లి, ఖమ్మంపల్లి, తడక్కపల్లి, చిన్న గుండవెల్లి, పూల్లూరు,మల్యాల గ్రామాల్లో రైతులు కోల్పోతున్న భూముల వివరాలను అధికారికి వివరించారు.మల్లన్నసాగర్ ప్రాజెక్టు,కాలువల నిర్మాణం కోసం ఇప్పటికే భూములను కోల్పోయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సుమారు ఒక గంట పాటు వివరించి,ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అధికారుల ముందుంచారు.రైతులకు భూముల నష్టం లేకుండా రాజీవ్ రహదారి,సిద్ధిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసే మార్గాన్ని ప్రతిపాదించారు.ఈ అంశాన్ని అధికారులూ సానుకూలంగా స్వీకరించి,ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేను తాత్కాలికంగా నిలిపి వేసి,మార్గాన్ని పునఃపరిశీలించి,కొత్త అన్‌లైన్‌మెంట్ ప్రతిపాదిస్తామని హామీ ఇచ్చారు.ఈ హామీతో సంబంధిత గ్రామాల్లోని రైతుల్లో ఆనందం,ఊపిరి పీల్చుకున్న భావం నెలకొంది. ఎంపీ రఘునందన్ రావు చూపిన చొరవ రైతుల భవిష్యత్‌కి రక్షణగా నిలిచిందని అన్నదాతలు అభినందిస్తున్నారు. భూముల్ని కోల్పోకుండా మా జీవనాధారాన్ని కాపాడుకునే మార్గం లభించింది"అంటూ రైతులు మడుపు రాంరెడ్డి,ఎరోళ్ల నర్సింలు, భైరినేని సందీప్ రావు,బొడిగె తిరుపతి, చెల్ల రాజలింగం ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ నాయకులు చింత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంతో బీఆర్ఎస్ కక్కుర్తి బట్టబయలు

మొదటి పేజీ తరువాయి

తయారీకి తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేశారని, నాణ్యత ప్రమాణాల విషయంలో గత ప్రభుత్వం రాజీపడిందనీ నివేదిక స్పష్టం చేశారు. డీపీఆర్‌లో అనుకున్న దానికి భిన్నంగా
బ్యారేజీల నిర్మాణ సమయంలో అసాధారణమైన, గణనీయమైన మార్పులు జరిగాయని చెప్పారు. నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాన్ని వరుసగా 2.2 కి.మీ. 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారని తెలిపారు. ఈ రెండు బ్యారేజీల కొత్త ప్రదేశాలు నది పరీవాహక మట్టానికి దిగువన ఉండటం చాలా అసాధారణమన్నారు. దీంతో అన్నారం బ్యారేజీకి ఎగువన భారీగా ఇసుక మేటలు వేశాయని నివేదికలో పేర్కొందన్నారు. మూడు బ్యారేజీలలో షీట్ పైల్స్ స్థానంలో సీకెంట్ పైల్స్ వచ్చాయని సీబీఐపీ మార్గదర్శకాల ప్రకారం జియోటెక్నికల్ పరిశోధనల కోసం 85 బోర్ హోల్స్ అవసరం కాగా కేవలం 6 బోర్ హోల్స్ మాత్రమే తవ్వినట్లుగా తేలిందన్నారు. సీడీవోపై అధికారంలో ఉన్నవాళ్లు నిరంతర



జోక్యం చేసుకున్నట్లుగా నివేదిక స్పష్టం చేసిందన్నారు.

**తుమ్మిడిహట్టిని తిరస్కరించిన ప్రతిఫలమే.. లోపభూయిష్టంగా కాళేశ్వరం**

ఎక్కువ కమీషన్లు వస్తాయని బీఆర్ఎస్ ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని మంత్రి ఆరోపించారు. అందుకే అంచనాలు భారీగా పెంచిందన్నారు. రూ.80 వేల కోట్ల అనుమతులు తీసుకుని రూ. లక్ష కోట్లకు పెంచిందన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారని, బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ మొదటి నివేదిక ఇచ్చిందని, ఇప్పుడు వచ్చిన తుది నివేదికలోనూ ఇదే విషయం వెల్లడించిందని ఉత్తమ్ వివరించారు. మేడిగడ్డ ప్రారంభానికి ముందే ప్రాజెక్టులో లోపాలు బయటపడ్డాయన్నారు. కానీ ఆ సమయంలో బీఆర్ఎస్ ఒప్పుకోలేదన్నారు. దాంతో తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందన్నారు. తుమ్మిడిహెట్టిని కాదని మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడమే ప్రధాన లోపమని, ఎన్డీఎస్ఏ చెప్పిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. మేడిగడ్డ ప్రతిపాదనను చూసిన సీడబ్ల్యూసీ దాన్ని ప్రారంభంలోనే తోసిపుచ్చిందని ఉత్తమ్ పేర్కొన్నారు. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు వంటివి ఏమీ చేయలేదని మంత్రి ఆరోపించారు. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. తుమ్మిడిహట్టి మార్పుతోనే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు తీవ్ర నష్టం జరిగిందని ఉత్తమ్ పేర్కొన్నారు.


**బ్యారేజీల పునరుద్ధరించాలి...**

ఎన్డీఎస్ఏ కాళేశ్వరం ప్రాజెక్టుపై వెలువరించిన నివేదిక తెలంగాణా రాష్ట్రానికి జరిగిన తీరని అన్యాయానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మించ తలపెట్టిన సీతారామ సాగర్ ప్రాజెక్టు అనుమతుల కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖను సంప్రదించినపుడు కాళేశ్వరం ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకుని తిరస్కరించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఎన్డిఎస్ఏ నివేదికను అనుసరించి బ్యారేజీలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సాంకేతిక నిపుణులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంతటి విపత్తుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు వాటర్ మేనేజ్మెంట్, ల్యాండ్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ వంటి సాంకేతిక శిక్షణా సంస్థను బలోపేతం చేసే ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. తుమ్మిడిహట్టిని ఆధారం చేసుకుని ప్రాణహితచేవెళ్ల పునరుద్ధరించే అంశంపై ఆయన స్పందిస్తూ నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాధ్ దాస్ అధ్యయనం చేస్తున్నారని మంత్రి తెలిపారు.

# నేడే.. టెన్త్ రిజల్ట్

మొదటి పేజీ తరువాయి

అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావడంతో అధికారులు ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను https://bse.telangana.gov.inలో పొందవచ్చు. పదో తరగతిలో ఈ సారి మార్కుల మెమోలపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు.



చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో స్టూడెంట్‌స్‌కు గ్రేడ్లు ఇస్తారు.

# నేటితో టెట్ గడువు ముగింపు

మొదటి పేజీ తరువాయి

ముగియనుంది.కాగా మంగళవారం సాయంత్రం 7 గంటల వరకు రెండు పేపర్లు కలిపి 1,35,745 దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 38,577, పేపర్ 2 కు 83,459, రెండు పేపర్లకు 13,709 అప్లికేషన్లు వచ్చాయి. కాగా మే 3వ తేదీ వరకు తప్పుల సవరణకు అవకాశం కల్పించగా పేపర్ 1కు 1256 మంది, పేపర్ 2కు 2305 మంది, రెండు పేపర్లకు 477 మంది ఎడిట్ చేసుకున్నారు. మొత్తం 4038 మంది ఎడిట్ ఆప్షన్ ద్వారా దరఖాస్తుల్లో తప్పులను సవరించుకున్నారు.

# ఉత్తమ్ చెప్పినవన్నీ ఉత్తమాటలే: హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

లేదు, సబ్జెక్ట్ లేదు, సారం లేదని హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. వాస్తవానికి ఎన్డీఎస్ఏ ఏర్పాటు బిల్లును కాంగ్రెస్ పక్షాన లోక్‌సభలో ఉత్తం కుమార్ రెడ్డి వ్యతిరేకించారు. బహుషా మంత్రి అయిన తరువాత ఆ విషయాన్ని మరిచిపోయినట్లుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. అప్పుడు 'ఇట్స్ ఆన్ కానిస్టిట్యూషనల్ అండ్ ఎంక్రోచెమెంట్ అపాన్ స్టేట్ రైట్స్' అన్నారన్నారు. కేవలం గులాబీ పార్టీని తిట్టడానికే ఎన్డీఎస్ఏ రిపోర్టు భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా కనపడుతుందన్నారు. అప్పుడు తప్పుగా కనిపించింది... ఇప్పుడు ఒప్పేలా అవుతుందని ప్రశ్నించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. అవినీతి జరిగినట్లు ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. ఉత్తం కుమార్ రెడ్డి ప్రయాస, ఆపసోపాలు చూస్తే జాలి కలుగుతుందనీ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్‌కు వణుకు పుడుతుందన్నారు. దీన్ని నుంచి బయటపడేందుకే భారత్ సమ్మిట్, రైతు మహోత్సవాలు చేసిందనీ, అయినా ఫలితం లేకపోవడంతో ఎన్డీఎస్ఏ రిపోర్టుతో కాంగ్రెస్ నేతలు లేనిపోని అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. పోలవరం కడుతున్న సమయంలో డయాఫ్రం వాల్, గైడ్ వాల్ కుప్ప కూలిందన్నారు. అయినా ఇప్పటి వరకు ఎన్డీఎస్ఏ ఎందుకు విజిట్ చేయలేదని ప్రశ్నించారు. అన్ని ప్రాజెక్టులకు ఒకే రూల్ ఉండాలన్నారు. నాలుగైదు ఏండ్లు అయినా పోలవరానికి ఎందుకు పోలేదని నిలదీశారు. ఎన్డీఎస్ఏ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థ లెక్క అని



మంత్రి చెబుతున్నప్పటికీ దానిని ఈడీ, సీబీఐ లెక్క వాడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఎస్ఎల్బీసీ కంటే పెద్ద డిజాస్టర్ ఏముందనీ హరీశ్ రావు ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టికి అనుమతులు తేలేదని తమ పార్టీని అడగడం సిగ్గు చేటనీ, ఆ సమయంలో మహారాష్ట్ర, ఏపీ, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి, ఎందుకు తమ్మిడిహెట్టికి అంతర్ రాష్ట్ర ఒప్పందం చేయలేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా? అని నిలదీశారు. మీరు పెట్టిన ఖర్చు వృథా అవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించారన్నారు. కమిషన్ల కోసం, పర్సంటేజీల కోసం టెండర్లు పిలిచి, ఎక్కడో చేవెళ్ల కాడ తవ్వారని మండిపడ్డారు. నీళ్లు తీసేకాడ తవ్వకుండా, ఎక్కడో పోయి తవ్వుతారని మండిపడ్డారు. చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికే మంత్రి ఉత్తమ్ ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. 2008లో వైఎస్ హయాంలోనే తుమ్మిడి హెట్టికి శంఖుస్థాపన చేసిన సమయంలోనే నాలుగేళ్ళలోనే ప్రాజెక్టు పూర్తవుతుందని కాంగ్రెస్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏడేండ్లు అధికారంలో ఉండి కనీసం అంతర్ రాష్ట్ర ఒప్పంద కూడా చేసుకోలేదని విమర్శించారు. దీనిపై దమ్ముంటే ఉత్తమ్ సమాధాం చెప్పాలని డిమాండ్ చేశారు.

**అవినీతికి పరాకాష్ట**

ప్రాజెక్టుల పేరుతో ఇష్టానుసారంగా కాంగ్రెస్ హాయంలో దోచుకున్నారని హరీశ్ రావు విమర్శించారు. సర్వే మొబిలేజేషన్ అడ్వాన్స్ పేరిట రూ. 1426 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మరో రూ. 160 కోట్ల ల్యాండ్ అక్విజిషన్ కోసం ఖర్చు చేశారన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట కాదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు, ఆ దోపిడిలో ఉత్తం కూడా ఉన్నారని ఆరోపించారు. నాటి నీటి పారుదల శాఖ మంత్రి సుదర్శన్ రెడ్డి... ప్రస్తుతం కాంగ్రెస్ లోనే ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. ఈ తప్పును సరిచేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తో కేసీఆర్ చర్చలు జరిపారన్నారు. తాను స్వయంగా వెళ్లి ఆ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ముషారఫ్ తో చర్చలు జరిపామన్నారు. ఎంత డబ్బు అయినా ఇస్తామని ఖచ్చితంగా తుమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని అడిగామన్నారు. ఉత్తం చదువుకున్న వ్యక్తి, మినిమం ఎథిక్స్ ఉంటాయి అనుకున్నానని అన్నారు. కానీ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం నీళ్లు లేవని చెప్పడంతోనే తుమ్మడి హెట్టి నుంచి వేరే చోటుకు తప్పని పరిస్థితిలో నీళ్లు ఉండే మేడిగడ్డ వద్దకు మార్చామని హరీశ్ రావు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సూచనల మేరకే మేడిగడ్డ వద్ద కట్టినట్లుగా తెలిపారు. 220 టీఎంసీల నీళ్లు తీసుకునే అనుమతి సీడబ్ల్యూసీ నుంచి సాధించామన్నారు

**కొడంగల్ ప్రాజెక్టుకు డీపీఆర్ లేదు**

బీఆర్ఎస్ హయంలో తుమ్మిడి హట్టి ప్రాజెక్టు కాస్ట్ పెరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కానీ 16 నుంచి 141 టిఎంసీలకు సామర్థ్యం పెంచిన విషయాన్న ఎందుకు గుర్తిస్తలేదు. దీంతోనే కాస్ట్ పెరిగిందని ఎందుకు గ్రహిస్తలేరు. దీని ఫలితంగానే ఆయకట్టు రెండింతలైందన్నారు. సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు దృష్టిలో పెట్టుకొని మార్చామన్నారు. 2007లో రూ. 17,800 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల కడుతాం అన్నారు కాదా..మరి ఒక్క ఏడాదిలోనే రూ. 38,500 కోట్లకు ఎలా పెరిగిందని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు సంబంధించిన డీపీఆర్‌ను కేవలం నాలుగు నెలల్లోనే తయారు చేశామని ఉత్తం అనడం సిగ్గుచేటన్నారు. కొడంగల్ నారాయణ్ పేట్ లిఫ్టుకు డిపిఆర్ ఉందా అని ప్రశ్నించారు. మరి టెండర్లు పిలిచి, ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా కడుతున్నదని నిలదీశారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానం ప్రకారం.... కొడంగల్ ప్రాజెక్టుకు ఇప్పటికీ డిపీఆర్ లేదన్నారు. అయినా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ కో నీతి, మాకో నీతి అని హరీశ్ రావు మండిపడ్డారు.

# సారీ సార్ ... నేనొప్పుకొను

మొదటి పేజీ తరువాయి



ఉన్నాడనుకున్నారా ? లేదా ? చచ్చాడనుకున్నారా ? ఎమ్మెల్యే పిచ్చోడిలా కనిపిస్తున్నాడా ? " అంటూ ఆగ్రహంతో ఊగి పోయారు. తుమ్మల వారించినా విన లేదు. సారీ సార్ ... నాకవసరం లేదంటూ ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిరాకరించారు. అశ్వరావు పేట నియోజక వర్గంలోని దమ్మపేట మండలంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో పర్యటించాల్సి ఉంది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం మూడు హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభించాలి. తర్వాత పూసుకుంటలో ఆయిల్ ఫామ్ మొక్కలు, తేనె టీగల పెంపకం పెట్టెలను అంద జేస్తారు. ఇది ఎమ్మెల్యే జారెకు తెలిసిన షెడ్యూల్. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయం నుండి కూడా సోమవారం రాత్రి ప్రకటన వెలువడింది. అయితే, అనుకున్న షెడ్యూల్లో లేకుండా, వినాయక పురం ఆర్ అండ్ బి రోడ్ నుండి పూసుకుంట, కట్కూరు మీదుగా రాచన్న గూడెం వరకు రూ.15 కోట్ల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణ పనులను శంఖుస్థాపన చేసేందుకు ఆర్ అండ్ బి అధికార్లు శిలా ఫలకం ఏర్పాటు చేశారు. మంత్రి తుమ్మల సమక్షంలో పనులకు శంఖుస్థాపన చేయమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కోరారు. అయితే, దీనికి సంబంధించి ముందుగా జారెకు ఎటువంటి సమాచారం ఇవ్వ లేదు. తనకు తెలియకుండానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో ఆర్ అండ్ బి అధికారులపై జారె తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. నా నియోజకవర్గంలో నాకు తెలియకుండానే అభివృద్ధి పనులను ఎలా ప్రారంభిస్తారని అధికారుల తీరుని దుయ్య బట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అంటే తనకి గౌరవం ఉందని, కానీ అధికారుల తనని అవమానించేలా వ్యవహరించడంతో తన మనో భావం దెబ్బతిందన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనేది లేదని, పర్యటన నుండి తిరిగి వెళ్లి పోతానని ఎమ్మెల్యే జారె తెగేసి చెప్పారు. మంత్రి తుమ్మల కలుగ జేసుకొని, ఎమ్మెల్యేకి ఎందుకు సమాచారం ఇవ్వ లేదు ? చెప్పాలి కదా ? అంటూ అధికార్లను మందలించారు. ఎమ్మెల్యేకి సమాచారం ఇవ్వక పోవడం తప్పేనన్నారు. దీనిపై తర్వాత చర్చిద్దామని జారెను సముదాయించారు. కానీ జారె విన లేదు. నాకు అవసరం లేదు సార్ అంటూ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిరాకరించారు. దీంతో మంత్రి తుమ్మల, జారే ఆదినారాయణ చెయ్యి పట్టుకొని తన కార్లో తీసుకు వెళ్లారు. ఫలితంగా రూ.15 కోట్ల రూపాయల రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన ఆగి పోయింది.

## హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు



దేవరుప్పల, విశాలభారతి: మండల కేంద్రంలో హనుమాన్ 21 రోజు దీక్ష తీసుకున్న స్వాములకు మాల ధారణ చేసిన పండితులు పెండం ప్రసాద్. భక్తితో దేవుని ధ్యానించి, 21 రోజులు నియమా నిష్ఠలతో ఉండాలని, మాల ధారణ చేసుకున్న స్వాములకు సూచించిన పండితులు పెండం ప్రసాద్. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గర్దాస్ దామోదర్, దీకొండ విష్ణు, కారు పోతుల మధు, జటంగి పరశురాములు, జోగు అర్జున్, జెటంగి వినయ్,స్వాములు పాల్గొన్నారు.





# అనాజ్ పూర్ చెరువులు సర్వే చేసి ఎఫ్ పిఎల్
# ఆఫర్ జోన్ లను గుర్తించిన ఇరిగేషన్ అధికారులు

పెద్ద అంబర్పేట్,విశాలభారతి: సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా అనాజ్పూర్ గ్రామంలో ఇందిరమ్మ సాగర్ వేముల కత్వలు చెరువులను జీనియస్ రియల్ ఎస్టేట్ వాళ్లు కబ్జా చేయడానికి వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ వెలికి తీసి అధికారులకు ఫిర్యాదు చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువులో పూర్చిన మట్టిని తీసివేయడం జరుగుతుంది, రెవిన్యూ ఆఫీసు నుంచి సర్వేయర్ ఇరిగేషన్ అధికారులు వచ్చి సర్వే చేసి ఎఫ్టిఎల్ బఫర్ జోన్లను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బృందం అనాజ్పూర గ్రామ రైతులతో పాటు సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పుల నరసింహ మాట్లాడుతూ ఇందిరమ్మ సాగర్ వేముల కత్వాలు నైజాం పాలపుల కాలంలో కట్టిన డ్యాములు ఈ చెరువు వల్ల అనాజ్ పురం కింద భాగంలో దాదాపు 500 ఎకరాల సాగుభూములు పంటలు పండిస్తున్న రైతులకు ఈ ప్రాంతంలో ఇంద్రమ్మ సాగరు ఉండడం వలన భూగర్భ జలాలు పుష్కలంగా అందుతున్నాయని ఈ చెరువు గనక పూడ్చివేస్తే ఆ ప్రాంతంలో గ్రామంలో ఉన్నటువంటి పంటలకు పశువులకి గొర్రెలకి, మేకలకి, మత్స్య కారుల పెంపకానికి చాలా ఇబ్బందిగా మారుతుందని అందువల్ల ఇప్పటివరకు ఎన్నడు ఎండిపోని ఇందిరమ్మ సాగర్ జీవనది లాగా ఈ ప్రాంతంలో ఎంతోమంది నిరుపేద రైతులకి ఉపయోగకరంగా ఉన్న ఈ డ్యాము ను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ స్థలంపై కన్ను వేసి పూడ్చి వేయడానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో తమ దృష్టికి రావడం వల్ల రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఈ పోరాటాన్ని ఉద్రిక్తం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు, కావున సర్వే అధికారులు ఇరిగేషన్ అధికారులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సర్వే చేసి చెరువుని కత్వాని రక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటు,కావాలి రాములు,కావలి జంగయ్య, రవికుమార్,మహేష్, ముత్యాలు స్థానిక రైతు సోదరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు... ఇదేం లొల్లి?

మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు పడుతున్నారని జనాలు వాపోతున్నారు. పార్టీల వారీగా కేటాయింపులు జరుగుతున్నారని, అనునాయులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కుతున్నాయని, దీంతో అర్హులకు కాంగ్రెస్ పార్టీ గండికొడుతుందని మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా అనర్హులకు పెద్దపీట వేస్తుందనే విమర్శలు వస్తున్నాయి.

**క్షేత్రస్థాయిలో చేతివాటం..**

ఇందిరమ్మ ఇల్లు దక్కాలంటే క్షేత్రస్థాయిలో నడుస్తున్న వ్యవహారం వేరేగా ఉందని పలు ఘటనలు చూస్తే తెలుస్తోంది. సమర్పించుకుంటే గానీ ఇల్లు దక్కేలా లేదు. గరీబులను పట్టించుకోవడం పూర్తిగా మానేసింది. నిరసనలతో తమ కడుపు మంటను బయటపెట్టుకుంటున్నా స్థానిక నాయకులు, అధికారులు ఇష్టారీతిగా జాబితాల రూపకల్పన చేశారని, ఇదేమి న్యాయమని ప్రశ్నిస్తున్నారు. బెదిరింపులు, నిర్లక్ష్యపు సమాధానాలతో దాటవేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమను పట్టించుకోవాల్సిన నాయకులు అయితే చేతివాటం ప్రదర్శించడం, లేదంటే తమవారికే చెందేలా అధికారులను పురమాయించడం చేస్తున్నారని ఇలాంటప్పుడు ఇక తమ గోడు ఎవరికి చెప్పుకునేదని వాపోతున్నారు.

**ఊరురా ఇందిరమ్మ ఇండ్ల లొల్లే...**

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని కడుపుమండిన వారు నిరసనలకు దిగుతున్నారు. రేవంత్ సర్కార్ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. పైన ఉన్నవారు పక్కాగా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నా, తమ వరకు వచ్చేసరికి అంతా తారుమారు చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రోజురోజుకు పథకం అమలుపై నీలినీడలు అలుముకుంటున్నాయి. ప్రజల నిరసనలు, రోడ్డెక్కే కార్యక్రమాలు కూడా పెరుగుతున్నయి. ఏదొక చోట సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఆబాది జమ్మికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని బాధితుడు కార్యాలయం పైకి ఎక్కి నిరసనకు దిగాడు. దివ్యాంగుడిని అయినప్పటికి తనకు అర్హత లేదని అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాడని ఆవేదన వెలిబుచ్చాడు. ఇండ్లన్నీ కేవలం కాంగ్రెస్ వాళ్లకే కేటాయింపులు జరిగాయని తనను మాత్రం పట్టించుకోలేదని వెంకటేష్ అనే వ్యక్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల విషయమై మహిళలు నిరసనకు దిగారు. తమకు కేటాయింపుల్లో మొండి చేయి చూపారని వాటర్ ట్యాంక్ ఎక్కే ప్రయత్నం చేశారు. రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వాటర్ ట్యాంక్ ఎక్కకుండా అడ్డుకున్నారు. నల్గొండ జిల్లా చండూర్ మండలం నెర్మట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, అర్హులకు ఇల్లు ఇవ్వలేదని తహసీల్దార్ ఆఫీస్ ఎదుట బాధితులు ధర్నాకు దిగారు. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుంటే ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఏమైనా చేసుకుని ఆత్మహత్య చేసుకుంటామని, తమకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని, లేదంటే చావే గతని ఓ మహిళా వాపోయారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని కోపోద్రిక్తులైన ప్రజలు అధికారులను కార్యాలయంలోనే ఉంచి బంధించిన ఘటన స్వయానా డిప్యూటీ సీఎం భట్టి నియోజకవర్గంలో చోటు చేసుకుంది. మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కిష్టాపురం గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా భూములు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి ఇండ్ల కేటాయింపులు చేశారని అధికారులను కార్యాలయంలోనే ఉంచి గ్రామస్తులు తాళం వేసి నిరసనకు దిగారు. ఇందిరమ్మ ఇల్లు కోసం కాంగ్రెస్ నాయకుడికి రూ.20 వేలు లంచం ఇచ్చానని, అయినా జాబితాలో పేరు రాలేదని ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనకు దిగిన ఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనకు దిగారు. ఇందిరమ్మ ఇల్లు కోసం కాంగ్రెస్ నాయకుడు గుడిపల్లి నర్సయ్య రూ.20 వేలు లంచం తీసుకున్నాడని, అయినా తన పేరు జాబితాలో రాలేదని కనకయ్య అనే వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తనను 50 వేలు అడిగితే 20 వేలు ఫోన్ పే చేసినా తన పేరు లేకపోవడంపై కనకయ్య ఆవేదన వెలిబుచ్చారు. పోలీసులు ట్యాంక్ ఎక్కి కనకయ్యను సముదాయించి కిందికి దించారు.



# బదిలీపై స్మితా గీతోపదేశం

మొదటి పేజీ తరువాయి

వివాదం సద్దుమణగలేదు. ప్రాధాన్యత లేని పోస్టుకు బదలీ చేయడంతో మొదలైన వివాదం రాజుకుంటూనే ఉంది. ఆ తర్వాత టూరిజం కార్యదర్శిని చేసి, మళ్లీ వెనక్కు పంపడంతో కొనసాగుతూనే ఉంది. ఏప్రిల్ 27న జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో స్మితా సభర్వాల్‌ను కూడా చేర్చారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమే కానీ స్మిత విషయంలో అసాధారణంగా జరుగుతుంది. నాలుగు నెలల వ్యవధిలోనే టూరిజం, యూత్ అఫైర్స్ కార్యదర్శి పదవి నుంచి వెనక్కు పంపారు. దీనిపై ఆమె తాజాగా స్పందించారు. కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన అంటూ గీతోపదేశాన్ని గుర్తు చేశారు. కర్మలను ఆచరించుటయందే నీకు అధికారం కలదు కానీ వాటి ఫలితంపై లేదని..! ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా.. కర్మానుసారం నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు అని శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పిన అంశాన్ని ప్రస్తావించారు. ఫలితం కోసం చూడకుండా మన పని, విధులను మనం నిర్వర్తించాలనే అర్థం చెప్పారు. స్మితా సభర్వాల్ కూడా తను కార్యాలయంలో ఫోటోలను జతచేస్తూ.. ఈ వాక్యాన్ని రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 16 నెలల కాలంలో స్మిత సభర్వాల్.. ప్రభుత్వానికి సంబంధించి చాలా వివాదాలు అంతర్గతంగా జరిగాయి. ప్రభుత్వం మారిన తర్వాత ఆమెను ప్రాధాన్యత లేని పోస్టులోకి మార్చడం... మళ్లీ లైమ్‌లైట్‌లోకి తీసుకురావడం.. ఆ వెంటనే వెనక్కు పంపడం.. ఇలా వరుసగా జరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో స్మిత సభర్వాల్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రభుత్వంపై పరోక్ష యుద్ధం చేస్తూనే ఉన్నారు. ఫలితంగానే ఈ ట్రాన్స్ఫర్ జరిగినట్లు విమర్శలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే బదిలీ విషయం చెబుతూనే... నాలుగు నెలల్లో తానేం చేశానో అంటూ స్మితా సబర్వాల్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టును పెట్టారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ టూరిజం పాలసీని అమల్లోకి తీసుకొచ్చానని చెప్పుకున్నారు. శాఖలో బాధ్యతారాహిత్యం తగ్గి, పాదర్శకత పెరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో సీఎంఓలో కీలక శాఖలను పర్యవేక్షించిన స్మిత సబర్వాల్... కాంగ్రెస్ ప్రభుత్వానికి దూరంగానే ఉందనే చర్చ జరుగుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ వంటి బీఆర్ఎస్ ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టులను నిర్వహించింది. కానీ రేవంత్ సర్కారులో ఆమెకు ప్రాధాన్యత లేని తెలంగాణ ఫైనాన్స్ కమిషన్‌కు మెంబర్ సెక్రటరీగా నియమించడం, ఆ తర్వాత టూరిజం శాఖకు తీసుకురావడం, ఈ క్రమంలోనే కంచె గచ్చిబౌలి భూములపై ఆమె చేసిన ట్వీట్ వివాదస్పదం కావడం, ఆ వెంటనే పోలీసు కేసులు, వెనువెంటనే మరోసారి బదిలీ ఇలా వరుసగా సాగుతూ ప్రభుత్వం వర్సెస్ స్మితా సబర్వాల్ అన్నట్లుగా నడుస్తోంది.

# భూ భారతితో శాశ్వత పరిష్కారం



విశాల భారతి, వరంగల్ : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని, రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్ నాని గార్డెన్స్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే హాజరయ్యారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని మంత్రి పొంగులేటి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకునేందుకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించేందుకు నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి వారికి అండగా నిలిచిందన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడేలా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందుపర్చలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. . ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 3 న ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారుల పై ఉందని పేర్కొన్నారు. భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆడపడుచులను ఉచితంగా ప్రయాణం కల్పించిందని, గృహలక్ష్మి పథకం ద్వారా రూ.500 లకే సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల బీమా పెంపు, సన్న బియ్యం పథకం ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చి అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
30.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ఆమనగల్లు, విశాల భారతి ::**

మాడుగుల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామ శివారులో నల్లచెరువు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ నల్లచెరువు గ్రామానికి చెందిన వరికుప్పల శివ కేసు నమోదు చేసినట్లు మాడ్గుల పోలీసులు చెప్పారు.పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు లకు బ్రాహ్మణపల్లి వైపు నుంచి ఇసుకతో వస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు వివరించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



## భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం

- భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు లో ఎమ్మెల్యే పాయం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, భద్రాచలం ఆర్డివో దామోదర్ రావు

**మణుగూరు, విశాలభారతి:**

భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం ఎమ్మెల్యే పాయం అన్నారు. బూర్గం పాడు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వ హిస్తున్న భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ భద్రాచలం ఆర్డివో దామోదర్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ని, జిల్లా కలెక్టర్ ని, ఆర్ డి వో ను బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్ , ఏంపిడివో సత్కరించి పూల గుచ్చముతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరైరైతులకు పలు అంశాలు జిల్లా కలెక్టర్ వివరించారు. భూ భారతి ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇస్తారన్నారు.దీని వల్ల భూములు కబ్జా చేయడానికి అవకాశం ఉండదని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందని, గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్ర యించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడివో తాతారావు, బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్, ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యూవజన నాయకులు,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించండి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి-విశాల భారతి**





సమస్యలను అధికారులకు వివరిస్తున్న రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు , పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్ . ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయి లో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫుర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు



## భూసమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలాన్ని భూభారతిలో పొందుపరచాలి

**ఆమనగల్లు,విశాలభారతి:**

తెలంగాణ ప్రభుత్వం అమలుచేయనున్న భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలవ్యవధిని పొందుపరచాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం ఎంబీఏ గార్డెన్ లో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరయ్యారు. భూభారతి చట్టంపై అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిలకు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మరియు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. భూభారతి చట్టంలో గ్రామాల వారీగా ఉన్న చెరువులు, కుంటల యొక్క వివరాలు, వాస్తవిక చెరువుల నక్షలు మరియు ప్రభుత్వ,అసైన్డ్ భూముల యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని కోరారు. ఈ వివరాలను పొందుపరచడంతో గ్రామాలలో భూతగాదాలు అరికట్టవచ్చని అన్నారు. అదేవిధంగా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల యొక్క పరిష్కార సమయాన్ని కూడా అందులో పొందుపరచాలని కోరారు. రెవిన్యూ అధికార వికేంద్రీకరణ జరిగినా సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని కలెక్టరుకు వివరించినట్లు పేర్కొన్నారు.భూసమస్యల పరిష్కారానికి జీవో నెంబర్ 29, అనుబంధం A లో పొందుపరిచిన సమర్ధ అధికారంతో పాటుగా నిర్ణీత కాలవ్యవదిని పొందుపరచాలని కోరినట్లు తెలిపారు.బీదర్ నుండి మహేశ్వరం వరకు నిర్మిస్తున్న నూతన 765 KV హై టెన్షన్ నిర్మాణంతో నష్టపోతున్న రైతులకు ప్రస్తుతం నిర్ణయించిన పరిహారాన్ని పెంచాలని బాధిత రైతులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సనుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల నష్టపరిహారాన్ని పెంచేందుకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై స్థానికులతో కలసి బస్తీలో పర్యటిస్తున్న రాగం

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి.

**సూర్యాపేట, విశాలభారతి:**

జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగు నీటికి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో రోజురోజుకు తాగునీటి ఎద్దడి తీవ్రం అవుతుందన్నారు. ప్రధానంగా దళిత, గిరిజన వాడల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్న కాంటాలు వేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలానికి ఒక మిల్లు కేటాయించడం వల్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు లారీలు రాకపోవడంతో కాంటాలు వేసిన ధాన్యం ఐకెపి కేంద్రాల్లోని ఉండటంతో రైతులుఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, వీరబోయిన రవి, జె. నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే పేదరికం తొలిగిపోతుంది

- ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి లోనే మాతృభాష పై పట్టు సాధించాలి.
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సత్ ప్రవర్తన కల్గి ఉండాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,విశాలభారతి:**

విద్యా ద్వారానే సమాజం మార్పు చెంది పేదరికం తొలిగిపోయి దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సూర్యాపేట డివిజన్ నియోజకవర్గం పరిధిలోని సూర్యాపేట, ఆత్మకూరు (ఎస్ ), పెన్ పహాడ్, చివ్వేంల, మోతే మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో, ఉపాధ్యాయులతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన చదువు భోదిస్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు.మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్థం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలకి మంచి చదువు చెప్పించాలని ఆలోచిస్తున్నారని వారికి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించేలా బడిబాట కార్యక్రమం లో తెలియపర్చి విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయులు భాద్యతగా ఉంటూ గత సంవత్సరం లో జరిగిన వైఫల్యాలు సరిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలోనే తెలుగు భాష రాయటం, చదవటం అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్ లో కనీస సామర్థ్యాలు, అలాగే జడ్పి ఉన్నత పాఠశాల లో ఎల్ టి ఐ మొదటి 60 రోజులలో నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ప్రాథమిక స్థాయి లోనే ప్రతి విద్యార్థిkకి మాతృభాష పై పట్టు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థి తెలుగులో 4 పేజీలు చదివించాలి, 2 పేజీలు రాపించాలి తదుపరి డికటేషన్ ద్వారా తెలుగుసబ్జెక్ట్ పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో డి ఈ ఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ పోటీలను సద్వినియం చేసుకోవాలి

- గండూరి కృపాకర్ సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు.

**సూర్యాపేట,విశాలభారతి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో మే 4వ తేదీన సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7,9,15 బాలుర, బాలికలకుచెస్ పోటీలను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేలా చెస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని గమనించి ఆ దిశగా వారిని ప్రోత్సహించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ తో హాజరు కావాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఎల్.సతీష్కుమార్ 9394753343 కి సంప్రదించాలన్నారు.



## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**ఆమనగల్లు,విశాలభారతి:**

భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి లు చెప్పారు. మంగళవారం కడ్తాల్, తలకొండపల్లి మండల కేంద్రాలలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుల లో వారు పాల్గొని మాట్లాడుతూ ధరణి తో తీసుకువచ్చిన ఆర్ ఓ ఆర్ చట్టం లోపభూయిష్టంగా ఉండి భూ సమస్యలు ఎక్కడికక్కడే పేరుకు పోయాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ భారతి చట్టంతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ధరణిలో సమస్యల సవరణకు అవకాశం లేదని, భూభారతిలో సమస్యలకు గ్రామ, మండల, రెవిన్యూ డివిజనల్ స్థాయిలో పరిష్కారం లభిస్తుందని, కోర్టులను ఆశ్రయించాల్సిన పని ఉండదని వారు తెలిపారు. ప్రతి కమతం కు భూ ఆధార్ కార్డు అందించి భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక భూ భారతి అని ఈ చట్టంతో ప్రతి భూ సమస్యకు పరిష్కార లభిస్తుందని వారు పేర్కొన్నారు. అంతకుముందు ప్రొజెక్టర్ ద్వారా భూ భారతి చట్టంపై రైతులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు బాలాజీ సింగ్, ఏఎంసీ చైర్మన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి,కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తహసిల్దార్ లు ముంతాజ్, నాగార్జున, ఎంపీడీవో సుజాత, ఏవో శ్రీలత, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు,బస్సులలో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీ కెమెరాల ఉపయోగం,రోడ్డు భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు ,చెన్నయ్యలు మాట్లాడుతూ,ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని,తక్కువడ్డికి లోన్ ఇస్తామని,గిఫ్ట్ ప్యాక్ లు వచ్చాయని,తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని,మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని,ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల దగ్గరకు కూర్చున్నప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షిటీమ్ పోలీసులు జ్యోతి,కవిత,ప్రజలు,ప్రయాణికులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ దాడికి నిరసన



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో జమ్మూ & కాశ్మీర్ పహాల్గామ్ దాడికి నిరసనగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉగ్ర దాడిలో మరణించిన హిందూ సోదరులకు ఘన నివాళుల ర్పించిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- హరిత సేన మహిళ విభాగం అధ్యక్షురాలు మాధురి వెంకటేష్.

**కీసర,విశాల భారతి:** కీసర రామాలయంలో మొక్కలు నాటిన హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్.ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా ఈ మొక్కను నాటడం జరిగిందని అని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే సంస్కృతి అలవరుచు కోవాలి మొక్కలు నాటడం వలన కాలుష్య రహిత వాతావరణం లేకుండా స్వచ్ఛమైన వాతావరణం ఉంటుంది అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహత్తర కార్యక్రమం హరిత హరం అని గుర్తు చేసారు.మాజీ రాజా సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పురోహితుడు వెంపంటి ప్రభాకర్ శర్మ,హరిత సేన మహిళ సభ్యురాళ్ళు తదితరులు పాల్గొన్నారు



# మీధాని కాలనీ ఇండిపెండెన్స్ హౌసెస్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ లోని మీధాని కాలనీ ఇండిపెండెన్స్ హౌసెస్ నూతన కార్యవర్గ సభ్యులు నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన అధ్యక్షులు యాది రెడ్డిని శాలువతో సత్కారించి, కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ సభ్యులకు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమం లో మీధాని కాలనీ ఇండిపెండెన్స్ హౌసెస్ అధ్యక్షులు యాది రెడ్డి , సంక్షేమ సంఘం సభ్యులు రమేష్ , మహేందర్ , రామ్ రెడ్డి , బాల శివ , శ్రీశైలం , ప్రసాద్ తోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేదలు

- ఆర్థిక సహాయం అందించాలని కోరిన
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రాచారి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు రెవిన్యూ పరిధిలోని ఉన్నటువంటి రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 లో ఏప్రిల్ 26 తేదీన జరిగినటువంటి భారీ అగ్ని ప్రమాదం లో దాదాపు 400 గుడిసెలు తగల బడటం జరిగిందని ఈ గుడిసెల్లో నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు గుడిసెలు వేసుకొని జీవనోపాధి ఈ అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాకరం మైన విషయమని అగ్నిప్రమాదం వలన వారి నిత్యవసర వస్తువులు దాచుకున్న డబ్బులతో పాటు బట్టలు తమ పిల్లల విద్యా సర్టిఫికెట్లు అన్ని ఖాళీ బూడిదైనాయని వారందరూ దిక్కుతోచని స్థితిలో నిరాశాయ కృతులై ఉన్నారని అన్నారు వీరికి మానవతా దృక్పథంతో తమకు తోచినంత సహాయ సహకారాలు వస్తువు రూపంలో గానీ డబ్బు రూపంలో గానీ తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. నిరుపేదలకు సహాయం చేయాలనుకున్న వారు ఈ ఫోన్ నెంబర్ ను 9866996737 సంప్రదించాలని కోరారు.

# మానసవీణ.. కూచిపూడి కళాకారిణి



**నారాయణపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రానికి చెందిన కడేచూరి శెట్టి మల్లికార్జున్,రజిత దంపతుల మొదటి సంతానమైన కే.మానసవీణ చిన్నప్పటి నుంచి చదువుతోపాటు కూచిపూడి నృత్యంలో రాణిస్తుంది. దీంతోపాటు కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా సంపాదించింది.భారతదేశ సంస్కృతి సంప్రదాయాల్లో ఒకటైన కూచిపూడిని అలవోకగా నేర్చుకుంది.ఎక్కడ పోటీలు జరిగిన పాల్గొని ప్రతిభ కనబరిచి చూపరుల మన్ననలు అందుకోవడం మానసవీణ ప్రత్యేకత.పాఠశాల విద్య,పాలిటెక్నిక్,బీటెక్ చదువుతూనే కూచిపూడి నృత్యాన్ని నేటికీ ప్రాక్టీస్ చేస్తూ వివిధ పోటీలలో పాల్గొంటుంది. ఆమె కృషి,పట్టుదల,తల్లిదండ్రుల ప్రోత్సాహం,నేర్చుకోవాలన్న తపన ఉన్న ఆ యువతి కూచిపూడి కళాకారిణి గా రాణిస్తూ ,హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కూచిపూడి లార్జెస్ట్ డాన్స్ లెసన్ కార్యక్రమంలో కూచిపూడి నృత్యంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నుంచి ఉత్తమ మెడల్ ప్రశంసా పత్రం అందుకుంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల కూచిపూడి కళాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలో ఆయా రాష్ట్రాల నుంచి 4768 మంది కూచిపూడి కళాకారులు పాల్గొనగా నారాయణపేట నుంచి మానసవీణ పాల్గొంది.ఈ సందర్భంగా కే.మానసవీణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని,తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రాచీన కళలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులు తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపింది.



సమస్యలపై స్థానికులతో కలసి బస్తీలో పర్యటిస్తున్న రాగం



సమస్యలను అధికారులకు వివరిస్తున్న రాగం నాగేందర్ యాదవ్.

# మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించండి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు , పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్ . ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫూర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి వరిగింజ కొనుగోలు చేయాలి



**నారాయణపేట, విశాలభారతి:** భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా జిల్లాలో వరి కొనుగోలు కేంద్రం సెంటర్లో గన్ని బ్యాగ్స్ లేని కారణంగా తమ వరి ధాన్యం పంట పొలాల దగ్గర వర్షానికి తడిసిన ధాన్యాన్ని, ప్రతి గింజను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు కేంద్రంల దగ్గర గన్ని బ్యాగ్స్ కొరతలేకుండా చూడవలసిందిగా రైతుల తరపున భారతీయ కిసాన్ సంఘం డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు దగ్గర వరి ధాన్యము ప్రభుత్వం తీసుకుంటుందని ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్,జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కాలేశ్వరం మూర్తి,జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభు మిస్కీన్,మహిపాల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశప్ప,కురుమయ్య,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, మక్తల్ మండల అధ్యక్షులు కర్నే శ్రీను,పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్,ఉపాధ్యక్షులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి పేషెంట్లకు నిక్షయ్ పోషకాహార కిట్ల పంపిణీ

**కోదాడ, విశాలభారతి:** అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు వాడేవారికి ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వేగంగా కోలుకుంటారని, పూర్తి కాలం మందులు వాడి, ఫాలో పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. 18 మంది టీబీ పేషెంట్స్ కి పోషకాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, సూపర్వైజర్ వెంకటనర్సమ్మ, టిబి నోడల్ పర్సన్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఫార్మసిస్టు శైలజ, ఏఎన్ఎంలు మంజుల విజయ కుమారి, రాధ, రమ, మంగ, జ్యోతి, ఆశాలు, నిక్షయ్ పోషకాహార కిట్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

- సిఐటియు రాష్ట్ర నాయకులు మందా నరసింహారావు సింగరేణి కార్మికులకు పిలుపు

**మణుగూరు, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మణుగూరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్2 లో బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని, దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టుగా ఉండి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల పాలిట శాపంగా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించుకోవాలన్నా సింగరేణి సంస్థను రక్షించుకోవాలన్న కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలన్న ఐక్య పోరాటలే శరణ్యమని మే 20 తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రాజకీయాలకతీతంగా ప్రతి సింగరేణి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భాగంగా పేహల్గాం మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు టెర్రిస్టుల ఘాతుకాన్నీ ఖండించారు

ఈ కార్యక్రమంలో మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం, నాయకులు ఎం లక్ష్మారావు, సుమన్ , సత్రం పల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, సాయి కృష్ణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి



**తిరుమలగిరి, విశాలభారతి:** తొండ గ్రామంలో మంగళవారం రోజున జరిగిన మండల కమిటీ సమావేశంలో మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాలను వాడ వాడల ఉత్సాహభరితంగా విజయవంతం చేయాలని, కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన అన్నారు. పని గంటలు తగ్గించాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని నాడు జరిపిన పెట్టుబడిదారి వ్యతిరేక వర్గ పోరాటంలో అసలు బాసిన అమరవీరుల రక్తంలో పుట్టిన జెండానే ఎర్రటి జెండాని , దాని ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకున్నామని, అందుకే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన కార్మిక దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, గ్రామ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఎల్లముల కొమురెల్లి , సుంచు సత్తయ్య కనుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# చందన సమాఖ్య మండల స్థాయి కార్యవర్గం ఎన్నిక

**దేవరుప్పల, విశాలభారతి:** చందన సమాఖ్య మండల స్థాయి సమావేశం దేవరుప్పుల మండలకేంద్రంలోని స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా పులిపంపుల మమత, ఉపాధ్యక్షురాలుగా కొలుపూల లక్ష్మీ,కార్యదర్శిగా మునిగొండ శారద, సహాయ కార్యదర్శిగా అమృతం యమున, కోశాధికారిగా శైలజ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఐబి వరలక్ష్మి,ఆర్ఎం ఎస్ఎన్ నిర్మల, ఏ పీఎం, వెంకటరెడ్డి నాగేశ్వరరావు, సిసి సోమ నారాయణ, శంకర్, సుదర్శన్, ఎంఎస్ మాజీ అధ్యక్షురాలు నల్ల ఉమ,సంధ్య,వెంకన్న,వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# cinema updates



## సౌండ్ లేకుండా 70 కోట్లు కొట్టేసిన సినిమా

ఇప్పుడు సినిమా విడుదల అంటే సోషల్ మీడియాలో హడావుడి, ఇంటర్వ్యూల హడావుడి, యూట్యూబ్, బిల్‌బోర్డ్స్ , ప్రీ రిలీజ్ ఈవెంట్ల దాకా వెళ్లకపోతే ఆ సినిమాకే రిలీజ్ లేదనిపించే రోజులు వచ్చాయి. కానీ ఈ గ్లామర్ ప్రమోషన్ పక్కన పెట్టేసి, కేవలం కథే ప్రమోషన్ అనే ఫార్ములాతో ఊపిరి పీల్చకుండా విజయాన్ని వేటాడుతున్న సినిమా 'తుడరుమ్'.తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా ఎవరూ అంచనా వేయని ఈ మలయాళ థ్రిల్లర్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ట్రేడ్ వర్గాల్లో సీరియస్‌గా చర్చనీయాంశమవుతోంది. వారం కూడా కాకుండా రూ.70 కోట్లు వసూలు చేసి, వంద కోట్లు టార్గెట్ చేస్తోందంటే.. అది కంటెంట్ వల్ల వచ్చిన క్రేజ్ తప్ప, స్టార్ పవర్ వల్ల కాదనడానికి ఇదే ఉదాహరణ కావాలి. మోహన్ లాల్ వంటి నటుడు ప్రెస్ మీట్లు, ప్రోమో షోలూ లేకుండా ఇలా థియేటర్లలో నిలబెట్టడం నిజంగా అరుదైన విషయం. అసలు ఈ సినిమా కోసం ఓ ఇంటర్వ్యూకైనా మోహన్ లాల్ వెళ్లారా? డైరెక్టర్ తరుణ్ మూర్తి ఎక్కడైనా ప్రచారం చేశారా? కనీసం యూట్యూబ్ షార్ట్ ఇంటర్వ్యూలు కూడా రాలేదు. కానీ కేరళలో థియేటర్ల పరిస్థితి చూస్తే, ప్రీమియర్ షోల దగ్గరి నుంచే హౌస్ ఫుల్స్. అటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా సైలెంట్ గా రిలీజ్ అయ్యినా, కొన్ని చోట్ల మంచి ఆక్యుపెన్సీకి చేరుకోవడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరుగుతున్నాయి. కథ పరంగా చూస్తే ఇది 'దృశ్యం'కు దగ్గరగా అనిపించొచ్చు. కానీ స్క్రీన్‌ప్లే, ఎమోషన్, ఫ్యామిలీ లేయర్స్, పోలీసుల నేపథ్యాన్ని కలిపి దర్శకుడు కొత్తగా మలిచాడు. ముఖ్యంగా రంగస్థలంలోని చివరి ట్విస్ట్‌ని తీసుకుని, అది ఒక కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేస్తుందన్న కోణంలో చూపించారు. కథన శైలి చాలా సూటిగా, ఎక్కడా చెదరకుండా సాగిపోవడం ప్రేక్షకుల్ని ఎమోషనల్‌గా కలిపేసింది. జెక్స్ బిజోయ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకి కొత్త ఊపును అందించింది.

## బాలీవుడ్ భామపై కన్నేసిన పూరీ?



ప్రస్తుతం హిట్టు ఉంటేనే వెంటనే సినిమాలు చేయలేకపోతున్నారు డైరెక్టర్లు. అలాంటిది సరైన హిట్ లేక వరుస డిజాస్టర్లు ఉంటే ఆ డైరెక్టర్ గురించి ఆడియన్స్ తో పాటూ హీరోలు కూడా మర్చిపోతారు. కానీ పూరీ జగన్నాథ్ రూట్ వేరు. లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ లు అందుకున్న పూరీకి అసలు ఎవరు ఛాన్స్ ఇస్తారా అని అందరూ అనుకున్నారు.కానీ పూరీ అందరి ఆలోచనలను తలకిందులు చేస్తూ ఓ స్టార్ ను లైన్ లో పెట్టాడు. అతనే విజయ్ సేతుపతి. అసలు పూరీ సేతుపతికి ఏం చెప్పి ఒప్పించాడా అని కూడా చాలా మంది ఆలోచిస్తున్నారు. వరుస ఫ్లాపులతో సతమతమవతున్న పూరీ ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని ఓ మంచి స్క్రిప్ట్ రెడీ చేసి దాన్ని సేతుపతికి చెప్పాడని, అది నచ్చి వెంటనే సేతుపతి ఓకే చెప్పాడని సమాచారం.అక్కడితో అయిపోలేదు. విజయ్ కు కథ చెప్పి ఓకే చేయించుకుని అందరికీ షాకిచ్చిన పూరీ, సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టబుని లైన్ లోకి తీసుకొచ్చాడు. విలన్ గా కన్నడ స్టార్ దునియా విజయ్ ను సెలెక్ట్ చేసుకున్నాడు. మొత్తానికి క్యాస్టింగ్ తోనే పూరీ తన సినిమాపై క్రేజ్ ను విపరీతంగా పెంచుకున్నాడని అర్థమవుతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు స్కోప్ ఉందని, అందులో ఒక హీరోయిన్ గా రాధికా ఆప్టే ఆల్రెడీ ఫిక్స్ అయిందని, మరో హీరోయిన్ గా నివేదాను తీసుకోవాలని ఆమెకు పూరీ కథ కూడా చెప్పాడని అన్నారు. ఇప్పుడవన్నీ రూమర్లేనని తెలుస్తోంది. వాస్తవానికి ఈ సినిమాలో ఓ హీరోయిన్ ఉంటుందట కానీ ఆమె ఎవరనేది ఇంకా పూరీ ఫిక్స్ అవలేదని ఆయన సన్నిహిత వర్గాలు అంటున్నారు. ఆ హీరోయిన్ రోల్ కోసం పూరీ ఓ బాలీవుడ్ భామతో డిస్కషన్స్ చేస్తున్నాడని, త్వరలోనే ఆమె పేరును కూడా అనౌన్స్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ సినిమా కోసం పూరీ తన పాత స్టైల్ ను ఫాలో అవనున్నాడని సమాచారం. కేవలం 60 రోజుల్లోనే షూటింగ్ ఫినిష్ చేసి ఈ ఇయర్ ఎండింగ్ లో సినిమాను రిలీజ్ చేయాలని చూస్తున్నాడట పూరీ. ఈ సినిమాకు బెగ్గర్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు.



## అభిమానులకు సమంత సలహా..!

తాము ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ తో చిట్ చాట్ చేసే కొంతమంది హీరోయిన్స్ ఉంటారు. అలాంటి వారిలో మన సౌత్ స్టార్ హీరోయిన్ సమంత కూడా ఉంటుంది. నిన్న తన బర్త్ డే సందర్భంగా తనకు విషెష్ చెప్పిన అందరికీ తిరిగి రిప్లై ఇచ్చింది సమంత. ఓపికగా తన ఫ్రెండ్స్ పెట్టిన మెసేజ్ లు అన్నిటికీ ఆన్సర్ ఇచ్చింది. ఇక ఫ్యాన్స్ కి కూడా సమంత తన కృతజ్ఞతలు తెలిపింది. అంతేకాదు అభిమానులతో కొద్దిసేపు చిట్ చాట్ కూడా చేసింది. కొంతమంది ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్ ఇచ్చింది.ఒక అభిమాని సమంతని వెరైటీ ప్రశ్న అడిగాడు.. ఇంతకీ అతను ఏం అడిగాడు అంటే ప్రేమికులు టాటూ వేయించుకోవడం పై మీ అభిప్రాయం చెప్పండి అన్నాడు.. దానికి సమాధానంగా సమంత ప్రేమించుకుంటే ప్రేమించుకోండి కానీ ఈ టాటూలు మాత్రం వద్దని అంటుంది. ఈ విషయంలో కచ్చితంగా జాగ్రత్త వహించండి అంటుంది సాం. సమంత చెప్పిన ఈ టాటూ ఫిలాసఫీని భూతద్దం పెట్టి వెతికేస్తున్నారు నెటిజన్లు. సమంత ఇప్పుడు సింగిల్ గా ఉంటుంది. స్టార్ హీరోతో పెళ్లి విడాకులు ఆమె లైఫ్ మీద ఎఫెక్ట్ చూపించాయి. అందువల్ల సమంత అనారోగ్యపాలైంది. ఐతే సమంత ఇదివరకు టాటూల విషయంలో చాలా ఆసక్తి చూపించేది. అంతేకాదు తన చేతికి ఒక టాటూ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉండేది. సమంతకు టాటూలు అంటే ఇష్టం. కానీ ఇప్పుడు మాత్రం తన ఫ్యాన్స్ కి టాటూలు వేయించుకోకండి అంటుంది. అంటే ఎవరికోసమైతే మనం టాటూ వేయించుకుంటామో ఆ మనిషి మనతో లేకపోతే ఆ టాటూ చూసినప్పడల్లా అతను గుర్తుకొస్తాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.